రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నేడే గురుకుల సిఓఈ సెట్ పరీక్ష

**మొయినాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సిఓఈ జూనియర్ కాలేజీల్లో 2024-25 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో సీట్ కోసం తోల్‌కట్ట సమీపంలోని ఎస్‌వి ఇంజినీరింగ్ కాలేజీలోని వికారాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ సెంటర్ చేవెళ్ల నుంచి మొయినాబాద్ రోడ్డులోని తోల్‌కట్ట గేట్ వద్ద నుంచి నక్కలపల్లి వెళ్లే దారిలో ఉంటుందని తెలిపారు. పరీక్ష ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరు గుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 9 గంటల వరకే పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలని, ఉదయం 10.10 వరకు మాత్రమేలోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట హాల్‌టికెట్‌తో పాటు ఆధార్ కార్డు వంటి గుర్తింపు కార్డు, హాల్ టికెట్లపై ఏమైనా తప్పులు ఉంటే వాటిని సవరించుకోవడానికి వీలుగా అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం (ఎస్ఎస్‌సి, బోనఫైడ్ లేదా మెమో), హాల్ టికెట్ లేకపోతే పరీక్షకు దరఖాస్తు చేసిన దరఖాస్తు జిరాక్స్ కాపీ, బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్‌లను వెంట తెచ్చుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన ఇబ్రహీం



షబ్బీర్ అలీని సన్మానిస్తున్న ఇబ్రహీం తదితరులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :** మైనార్టీ నాయకుడు, కాంగ్రెస్ పపార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన సందర్భంగా శనివారం షాద్‌నగర్ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం, తదితర పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యాలయం ఆవరణలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సల హాదారు షబ్బీర్ అలీని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, గిరిజన, మైనార్టీ తదితర వెనుబడిన తరగతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న షబ్బీర్ అలీని కలుసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. షబ్బీర్ అలీని కలిసిన వారిలో పార్టీ నాయకులు నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

## కట్నం కోసం భార్యను చంపిన భర్త

**వికారాబాద్ ఫిబ్రవరి 03, ప్రభాతవార్త;** అదనపు కట్నం కోసం ఓ కసాయి భర్త భార్యని హత్య చేసిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సిఐ టంగుటూరి శ్రీ ు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి సంగారెడ్డి జిల్లా పటాన్‌చె ర్వు గ్రామానికి చెందిన పొద్దుటూరు లక్ష్మి, రాములు కుమార్తె అయినా మౌనిక (28) ు వికారాబాద్ మండలం నారాయణపూర్ అ ుబంధ గ్రామమైన చింతల బొగుడ గ్రామానికి చెందిన కూర్వ శ్రీనివాస్‌కు గత కొన్ని సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం జరిపించారు. కొన్నాళ్లు వారి దాంపత్యం సాఫీగా సాగడంతో వారికి ఇద్దరి సంతానం కలిగింది. గత కొన్ని రోజుల ుండి భర్త శ్రీనివాస్ మౌనిక ు అదనపు కట్నం తేవాలని వేధించసాగాడు. దీనికి మౌనిక నిరాకరించడంతో శుక్రవారం రాత్రి 7, గంటల సమయంలో శ్రీనివాస్ అతని కుటుంబ సభ్యులు కలిసి మౌనిక మెడకు తాడుతో బిగించి హత్య చేశారు. ఈ విషయాన్ని తెలు సుకున్న మృతురాలు తల్లి లక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేశారు. మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో పొరపాట్లు లేకుండా విధులను నిర్వర్తించాలి : జిల్లా రెవెన్యూ అధికారి



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో నియోజకవర్గంస్థాయి మాస్టర్ ట్రేనర్లకు, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెనెన్యూ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ... పోలింగ్ రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రిపైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈవీఎంలు, వివిప్లాట్లు, కంట్రోల్ యూనిట్లపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి తప్పులు జరకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలని, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని అన్ని నియోజకవర్గాల అధికారులు పూర్తి బాధ్యతతో ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్ద ఎల్కిచర్ల అడవిలో చిరుతపులి మృతి

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 03,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామ సమీపంలో గల అడవిలో చిరు తపులి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది, గ్రామా నికి చెందిన గొర్రెల కాపరి ఎప్పటిలాగె గొర్రెలను మేతకోసం తీసుకు వెల్లాడు అడవిలో మృతి చెందిన చిరుతపులిని చూసి ఫారెస్టు అధికారు లకు సమాచారం అందిచాడు. దీంతో ఫారెస్టు అధికారులు, డాక్టర్‌లు అక్కడి చేరుకున్నారు. చిరుతపులి మరణం సహాజమరణమేనని వారు తెలిపారు. చిరుత మృతి చెంది వారం రోజులు కావచ్చని వారు వివరించారు. చిరుత మృతి చెందిన స్థలాన్ని ఎఫ్‌ఆర్ఓ వెంకటయ్యగౌడ్, డిపిఓ సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌డిఓ అజీజ్, సెక్షన్ ఆఫీసర్ రవిందర్, తదితులు సందర్శించారు.



మృతి చెందిన చిరుతపులిని పరిశీలిస్తున్న అధికారులు

# గొర్రెలొచ్చేనా..?




- డీడీలు తీసి ఏడాదిగా ఎదురుచూపు
- ఒక్క యూనిట్‌కు 43750
- ఎన్నికల వేళ మాట ఇచ్చిన కాంగ్రెస్ అందుకుంటుందని ఆశగా ఎదురుచూపు
- ఆందోళనకు సిద్ధం అవుతున్న గొర్రెల కాపర్లు

**రంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గొల్ల, కురుమలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి నిమిషంలో మొండిచేయి చూపింది. ఎన్నికల వేళ పెద్ద ఎత్తున గొల్ల కురుమల నుండి జీవాల పంపిణీ చేస్తామని చెప్పి డీడీలు తీసుకుంది. మొదటి విడతతో పోల్చితే కాస్త ఆలస్యం అయినప్పటికి రెండో విడుతలో యూనిట్ కాస్ట్ పెరిగిందని నమ్మబలికింది. కానీ ఎన్నికలకు ముందే గొర్రెలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి చేతులేత్తేసింది. దీంతో డీడీలు తీసి నెలలు గడుస్తున్న పంపి ణీకి నోచుకోలేదు. దీంతో ఆస్కీం ఉంటుందో.. ఉండదో తెలియక గొల్ల, కురుమలు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే మాజీ మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ నిర్వహించిన పశుసం వర్ధకశాఖలో పనిచేసిన కొందరు ఈ స్కీములో అక్రమాలకు పాల్పడగా కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై విచారణ చేపట్టింది. అయితే ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల, కురు మలను అదు కుంటూమని, గొల్ల, కురుమలకు ఉపయుక్త కరంగా ఉండే పథకాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆదిశగా ప్రభుత్వం కృషి చేస్తుందా.. లేదా అనే సందేహం గొల్ల కురుమలలో నెలకొంది.

### ఇవి పెండింగ్‌లో ఉన్న యూనిట్

రంగారెడ్డి జిల్లాలో రెండో విడుతతో గత ఏడాదిలో ఒక్కో యూనిట్‌కు రూ.43750 చొప్పున 2105 మంది ఈ పథకానికి డీడీలు కట్టారు. అయితే అందులో1342మంది లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. మిగిలిన 763 మంది లబ్దిదారులు జిల్లా కలెక్టర్ అకౌంట్ టిఎస్ 2506360 03137651258 పేరుతో డీడీలు తీశారు. ఇలా మొత్తం రూ.3,33,81,250 సొమ్మును ప్రభుత్వ ఖాతాలో జమ చేశారు. అంతే కాదు ఎన్నికల ముందు తమకు తక్షణమే జీవాలను పంపిణీ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గొల్ల కురుమలు అన్ని జిల్లా కలెక్టరేట్లు ఎదురుగా గత ఏడాదిలో ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో కూడా బిఆర్ఎస్ మంత్రులు ఆరు నూరైనా గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేస్తామని నమ్మబలికారు. దీంతో అప్పులు చేసి మరి గొల్ల కురుమలు ప్రభుత్వానికి డీడీలు చెల్లించారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి

గత ప్రభుత్వాని నమ్మి సర్కర్‌కు డీడీలు చెల్లించిన గొల్ల కురుమలందరికీ తప్పనిసరిగా నగదు బదిలీ చేపట్టాలని గొల్ల కురుమల సంఘం నాయకులు ప్రభుత్వాని కోరుతున్నారు. గతంలో జీవాల కొనుగోలు, పంపిణీల్లో దళారుల చేతివాటం కారణంగా అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, అందువల్ల ఈపథకంలో నగదు బదిలీలలు చేపడతామని గత ప్రభుత్వం కూడా చెప్పిందని అదే మాదిరిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు నగదు బదిలీ చేపట్టి తక్షణమే డీడీలు చెల్లించిన వారందరికీ ఈ స్కీం వర్తింపజేయాలని గొల్ల కురుమలు కోరుతున్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైనే ఆశలు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరే పశుసంవర్ధక శాఖ ఉండడంతో గొల్లకురుమలు ఆయన పైనే పూర్తిగా ఆశలు పెట్టుకున్నారు. డీడీలు చెలించి చాలా కాలంకావడంతో ఇబ్బందులకు గురవుతున్నమని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాఖపై సమీక్ష నిర్వహించి గొర్రెలు కానీ నగదు బదిలీ నిర్వహించాలని గొల్ల కురుమలు కోరుతున్నారు.



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

# బైక్ దొంగ అరెస్ట్

## 12 బైకులు స్వాధీనం : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మూడు నెలల కాలంలోనే 12, బైక్‌లను దొంగలించిన పాత నేరస్తున్ని పట్టుకోని బైక్‌లను స్వాధీనం చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం నాడు సీసీఎస్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బంట్వారం మండలం తొర్మామిడి గ్రామానికి చెందిన మాణిక్యం గతంలో 13 కేసులలో 10 సార్లు జైలుకు వెళ్లడం జరిగిందని, అక్టోబర్ నెలలో జైలు నుంచి వచ్చిన మాణిక్యం మూడు నెలల కాలంలో 12 బైకులను దొంగలించారని, 10 బైకుల ు సైబరాబాద్ పరిధిలో ఒకటి, సంగారెడ్డిమ రోకటి, వికారాబాద్ పరిధిలో దొంగలించి తొర్మామిడిలోని నిందితుని వ్యవసాయ పొలం వద్ద వాటిని దాచడం జరిగిందన్నారు. వికారాబాద్‌లో తనిఖీల్లో భాగంగా మాణిక్యంను పోలీసులు బైక్ అపి పేపర్ల గురించి అడుగగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో, నిందితుని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయట పడిందన్నారు. సిసిఎస్ వికారాబాద్ పట్టణ పోలీస్ అధికారులు విశ్వసనీయమైన సమాచారం మేరకు శనివారం ఉదయం 5, గంటలకు వికారాబాద్ రైల్వే స్టేషన్ ముందు గల అంబేడ్కర్ చౌరస్తాలో సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ బలవంతయ్య, పట్టణ ఎస్ఐ సత్యనారాయణ రాజు, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా మాణిక్యం టీఎస్ 08 హెచ్ జెడ్ 50 70 ద్విచక్ర వాహనం పై వచ్చాడు. మాణిక్యం ను ఆపి అతను నడుపుతున్న ద్విచక్ర వాహనం వివరములు అడగగా, పొంతనలేని సమాదానాలు చెప్పడంతో అదుపులోకి తీసుకోని విచారించారు. అతని పేరు గుడాల మాణిక్యం అని, తన స్వగ్రామం బంటారం మండలం తోరుమామిడి గ్రామం అని నిందితుడు తెలిపారు. నిందితుడు మాణిక్యం 2018 నుండి ద్విచక్ర వాహనాల ు దొంగలించడం మొదలు పెట్టడం జరిగిందని, ప్రస్తుతం అతను నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్‌సిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ుండి దొంగతనం చేసినట్లు పేర్కొన్నారు. నేరస్థుని వివరాల్లోకి వెళ్లగా నేరస్థుడు గుడాల మాణిక్యం, అతని తల్లిపైన 2009 సంవత్సరంలో బంట్వారం పోలీస్ స్టేషన్ లో దొంగతనం కేసు నమోదు అయింది. తర్వాత నిందితుడు జల్సాలకు అలవాటుపడి చుట్టూ ప్రక్కల జిల్లాలలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నేరస్థునిపై మొయినాబాద్, మియాపూర్, శంకర్‌పల్లి , మాదాపూర్, నార్సింగ్, గోల్కొండ, కేపిహెచ్‌బి, పటాన్ చెర్వు, కొండాపూర్, సదాశివపేట్, సిద్దిపేట, జిఆర్‌పి, ఖమ్మం పోలీస్ స్టేషన్ లలో మొత్తం కలిపి 13 కేసుల పైన దాదాపుగా 10 సార్లు జైలుకు వెళ్ళి రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ 13 కేసులలో 10 ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు , 3 మొబైల్ దొంగతనం కేసులు ఉన్నాయి. నిందితుడు దొంగతనం చేసిన వాహనాలను ఫేక్ ఆర్సిలు తయారు చేసి అమ్ముదాం అనే ఉద్దేశ్యంతో, ఫేక్ ఆర్సి వచ్చేంత వరకు తన స్వగ్రామంలోని తన పొలం దగ్గర ఎవ్వరికి కనబడకుండా దాచడం జరిగింది. నిందితుని పొలం దగ్గరుండి 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోని, నిందితుని పైన సైబరాబాద్ పరిధిలో 10 కేసులు, వికారాబాద్ ,సంగారెడ్డి పోలీస్ స్టేషన్ ల పరిధిలలో ఒక్కొక్క కేసులో అరెస్ట్ చేయడం జరుగుతుందని, అట్టి వాహనాల మొత్తం విలువ అందాజ రూ. 17.30 లక్షలు ఉందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఇట్టి కేసులో చురుకుగా వ్యవహరించిన సిసిఎస్ అధికారులు ఇన్‌స్పెక్టర్ బలవంతయ్య, ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, ఎస్సై జయ శంకర్, ఏఎస్ఐ గౌరి శంకర్, సిబ్బంది జయనందం, చెన్నయ్యగౌడ్, గోవింద్, అంజయ్య, క్రిష్ణారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, అంజప్ప, సత్తయ్య గౌడ్, రామకృష్ణ కృష్ణయ్య, వికారాబాద్ టౌన్ పోలీస్ అధికారులకు రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితునితో పాటు బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పి కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసులో కీలకంగా పని చేసిన సీసీఎస్ పోలీసుల ు ఎస్పి అభినందించారు.




నిందితుని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న బైకులు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## దేశంలో బిజెపి అధికారంలో ఉంటేనే దేశం ముందంజలో ఉంటుంది

**మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాజాపా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్ హాల్‌లో మండల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటే దేశం ముందంజలో ఉంటుందని, అదేవిధంగా రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వివరించారు. అదేవిధంగా రత్నం మాట్లాడుతూ...చేవెళ్ల పార్లమెంట్‌లో ఉన్న ప్రతి కార్యకర్త పట్టుదలతో కష్టపడి పనిచేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీకి కష్టపడి చేసిన వారికి మునుముందు మంచి స్థానం దక్కుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, స్టేట్ కౌన్సి ల్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, కృష్ణగౌడ్, శర్వలింగం, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల దళిత మోర్చా అధ్యక్షులు అశోక్, ఓబీసీ అధ్యక్షులు కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

### నేడు జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కొడంగల్, ఫిబ్రవరి 3ప్రభాతవార్త** ఆర్యవైశ్య మహసభ అద్వర్యంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని రాఘవేంధ్ర గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## ప్రత్యేక అధికారులు విధులు పక్కాగా నిర్వహించాలి : రాష్ట్ర మంత్రి సీతక్క



జిల్లా కలెక్టరేట్‌లో గ్రామాల ప్రత్యేక అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రత్యేక అధికారులు సమర్దవంతంగ విధులు నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క) సూచించారు. నగరం నుంచి మంత్రి సీతక్క, పంచా యతీరాజ్ కార్యదర్శి, కమిషనర్లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ఆమె నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో పాటు జిల్లా అధికారులు, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. సర్పంచుల ఐదేళ్ల పదవీ కాలం ముగిసినందున గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగ విధులు నిర్వహించాలని, అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని, గ్రామ స్థాయిలో సేవలు అందించాలని ఆమె సూచించారు. ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించటానికి అధికారాలు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ నెల 7నుంచి 15వ తేదీ వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి పల్లెలు అన్ని పరిశుభ్రంగ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతను, మహిళలను స్పెషల్ డ్రైవ్‌లో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండ చూడాలని మంత్రి సీతక్క సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ తరువాత మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ప్రణాళికబద్ధంగ విధులు నిర్వహించాలన్నారు. బాధ్యతాయుతంగ సక్రమంగ అధికారులు విధులు నిర్వహించాలని, నీటి ఎద్దడి రాకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఎంతో జాగ్రత్తగ విధులు నిర్వహించాలని, ప్రభుత్వం సూచించిన విధంగ నడుచుకోవా లన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండ మెలగాలన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 15వరకు గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమా న్ని నిర్వహించాలన్నా రు. గ్రామాల్లో యువతను భాగస్వాములను చేయాల న్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఉపాధి హామీల కూలీల శాతాన్ని పెంచాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు సమర్ధవంతంగా సేవలు అందించాలి

**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా వ్యవహారించాలి**
**ఈ నెల 07 నుండి 15 వరకు జీపీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్**
**వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క దిశానిర్ధేశం**



వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతున్న కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :** గ్రామ పంచా యతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్లు తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క సూచించారు. పంచాయతీరాజ్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా కమిషనర్ హన్మంత్‌రావులతో కలిసి శనివారం అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినందున వారు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని హితవు పలికారు. స్పెషల్ ఆఫీసర్లు వారి అధికారాలు, బాధ్యతల గురించి పరిపూర్ణంగా తెలియజేసేందుకు వీలుగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా వేసవి సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా, ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహారించాలని కార్యోన్ముఖులు చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, క్లోరినేషన్, పైప్‌లైన్ లీకేజీల మరమ్మత్తులు వంటి ప్రతి అంశంపై దృష్టి సారించాలన్నారు. వీటితో పాటు మొక్కల పెంపకం, తడి, పొడి చెత్త వేరుచేయడం, నర్సరీల నిర్వహణ పన్ను వసూళ్ల వంటి బాధ్యతలను పక్కాగా నిర్వహిస్తూ, ఆయా పనులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. ముఖ్యంగా ఈ నెల 07 నుండి 15వ తేది వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి పల్లెలన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టి ఆదర్శంగా నిలిచిన ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి పండుగ వాతావరణంలో సన్మానించాలని కలెక్లర్లకు సూచించారు. యువత మహిళలకు స్పెషల్ డ్రైవ్‌లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, యువత మత్తఉ సదార్థాల, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారకుండా గ్రామ ప్రగతిలో మమేకం అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. కాగా, నాగోబా, మేడారం వంటి జాతరలు జరిగే ప్రదేశాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేలా, తద్వారా ప్రకృతి పర్యావరణానికి హాని కలుగకుం డా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడడానికి ముందే గ్రామీణ నీటి సరఫరా ఉపాధి హామీ పథకాల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి తెలియ జేసి అంశాలను అధికా రులు, స్పెషల్ ఆఫీసర్లు తూ.చ తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలోని 558 స్పెషల్ ఆఫీసర్లకు ఒక్క ఓరియస్ టేషన్ నిర్వహించడానికి సన్నా హాలు తద్వారా చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ పారిశుధ్య కార్మికులతో, గ్రామ యువతను భాగస్వామ్యం చేస్తూ గ్రామాభివృద్ధి కోసం గ్రామ సభలు, పలు సమావేశాలు నిర్వహించాలన్నారు. వారం రోజుల టెస్ట్ డ్రైవ్‌ను రోజుకు ఒక్క కార్యక్రమం చొప్పున తీసుకుని ఏడు రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు.

## ఎంఎస్ఎంఈడీ చట్టం పటిష్టంగా అమలు చేయాలి

**నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్ ఎర్రతోట రాజశేఖర్**




సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

ముషీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: 2006లో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఎస్ఎంఈడీ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ దళిత్ ఇండస్ట్రీ నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్ రాజశేఖర్ ఎర్రతోట విజ్ఞప్తి చేశారు. శనివారం దోమలగూడలోని సీఐడీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈడీ చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ వారికే ఖర్చు చేయాలని, కానీ ఏ రాష్ట్రంలో కూడా ఈ చట్టం సక్రమంగా అమలుకు నోచుకోకపోవటం వల్ల ఎస్సీ ఎస్టీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రైవేటీకరణ పెరిగిపోవటం వల్ల ఎస్సీ ఎస్టీలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. తెలంగాణలో సైతం 2015 ఏప్రిల్ 1 నుండి ఎస్సీ ఎస్టీలకు రావల్సి బడ్జెట్ వేరే వాటికి మళ్లించటం వల్ల ఎస్సీ ఎస్టీ అన్యాయం జరుగుతోందని, దీనిపై మంత్రులను కలసి విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. తక్షణమే ఎస్సీ ఎస్టీ బడ్జెట్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఏఐసీసీ చేవెళ్లలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పబ్లిక్ వర్క్స్, ఇతర ప్రొక్యూర్‌మెంట్ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18శాతం ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీలు ఎంతో నష్టపోయారని, ఇకపై కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అయినా ఎస్సీ ఎస్టీకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐడీఐ ప్రధానంగా ఎస్సీ ఎస్టీల అభివృద్ధికై పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాలలో మా పోరాటం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఛాప్టర్ ఛీఫ్ మెంటర్ నీరుడి రాజు, నేషనల్ కౌన్సిల్ ఛీఫ్ మెంటర్ అబ్దుల్లా లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు పివోడబ్ల్యూ మద్దతు

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఎస్‌కెయం, సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఈ నెల 16వ తేదీన గ్రామీణ బంద్-పారిశ్రామిక సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఈ సమ్మెకు ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం మద్దతు ప్రకటించింది. రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీ పంటలకు మద్దతు ధరను అమలు పరచకపోవడం, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన కోడ్‌లను రద్దు చేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. 2, 3 తేదీలలో మార్క్స్ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశమై పలు తీర్మానాలను అమోదించింది. కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాల్సిన ప్రభుత్వం తగ్గించడం, గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తి ధరలు తగ్గించకపోవడం పేద, మధ్య తరగతి ప్రజలపైన భారం మోపడమేనని, అలాగే రైతన్నలకు ఇచ్చే యూరియాపైన సబ్సీడి తగ్గిండం దారుణమని కార్యవర్గం ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణ మహిళలకు బస్‌లలో ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించడం వల్ల గ్రామీణ మహిళలకు నెలకు 1500 రూపాయల వరకు భారం తగ్గుతుందని, ఆ డబ్బుతో కొంత మెరుగైన ఆహారం లభిస్తుందని కార్యవర్గం అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యవర్గం సమావేశంలో పివోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఝాన్సీ, మంగ, ఉపాధ్యక్షులు జ్యోతి, కార్యదర్శి ఆర్.సీత, కోశాధికారి గీత, సభ్యులు జానికి, కావేరి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రసూల్‌పురాలో మెగా వైద్య హెల్త్‌క్యాంపు

బేగంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తః రసూల్‌పురా గన్‌బజార్ కమ్యూనిటీహాల్‌లో మల్లారెడ్డి హెల్త్‌సిటీ హస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత భద్రరెడ్డి, బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. హెల్త్‌క్యాంపును దాదాపు 5వందల మంది వినియోగించుకోగా వారికి జనరల్ ఫిజిషియన్, ఆప్తమాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ సర్జన్ లాంటి వైద్యులు సేవలు అందించారు. వీరికి ఉచితంగా మందులను కూడా పంపిణి జరిపారు. ఈ కార్యాక్రమంలో కుమార్ ముదిరాజ్, శ్యాంరెడ్డి, అజ్జుబాయ్, వాహబ్, బాల్‌రాజ్, నరేష్, నరసింహ, ఆంజనేయులు, ప్రవీన్, సురేష్, రఫీక్, ఇతర నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టాలి




సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ ఈశ్వరయ్యగౌడ్

సైఫాబాద్, ఫిబ్ర వరి 3 ప్రభాత వార్త: బిసిలకు రాజ్యాధికారం రావాలంటే వారిలో పెద్ద ఎత్తున చైతన్యం రావాలని ఎన్‌సిబిసి మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్యగౌడ్ సూచించారు. ప్రజా తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బిసి కులగణనపై మేధోమదన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టాలని, ఇందకు అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సమగ్రంగా వివరాలను సేకరించి సమాన అవకాశాలు కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం చేపట్టె కులగణన నివేదిక ఉండాలని ఆయన కోరారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ బిజెపి హిందుత్వ ముసుగులో అగ్రకుల భావజాలంతో దేశాన్ని, దేశంలో అత్యధికంగా ఉన్న బిసిలను ఎదగనీయకుండా అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ మురళిమనోహార్, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ సుదర్శన్, బివి మురళి, మనోహార్, కాల్వ మల్లయ్య, ఫృధ్వి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రమేష్‌నాయక్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఎపుడు ఉంటుందని టిపిసిసి చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. ఎర్రగడ్డకు చెందిన రమేష్‌నాయక్‌ను ఎస్టీ సెల్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించిన సందర్భంగా శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషిచేయడం జరిగిందని తనపై నమ్మకంతో తనకి ఈ పదవి ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు తగిన విధంగా కృషిచేస్తానని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి : జంపనప్రతాప్



కంటోన్మెంట్ ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశమైన జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ప్రభుత్వ నిధులతో పాటు వివిధ స్వచ్ఛంత సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరుసహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శనివారం కంటోన్మెంట్‌లోని వివిధ ప్రభుత్వపాఠశాలల హెడ్‌మాస్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. విద్యా అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల రూపాయలను నియోజకవర్గంలోని 18 పాఠశాలలకు తక్షణ మే నిధులు విడుదల చేయాలన్నారు. ఎమ్మెల్యే లాస్య,కాంగ్రెస్ ఇన్ ఛార్జి వెన్నెల, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసు కెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జాకీర్**



కుత్బుల్లాపూర్ డివిజన్ సమావేశంలో ప్రసంగిస్తున్న డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జాకీర్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జాకీర్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్1లో డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలను హనుమంతరెడ్డి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల దిశగా పార్టీబలోపేతానికి నిరంతరం కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలుతీరుతోపాటు అర్హులందరికీ పథకాలను చేరువ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలోని వివిధ విభాగాలు కలిసికట్టుగా శ్రమించాలన్నారు. డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలు, బస్తీలలో జరిగిన అభివృద్ధితో పాటు జరుతుగున్న, జరగాల్సిన పనుల రూపకల్పనను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మరింత చేరువ అవుతున్నట్లు మహ్మద్‌జాకీర్ తెలిపారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సలహాలు, సూచనలు చేశారు.

## సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

నిజాంపేట్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : నారాయణరెడ్డి కాలనీ వాసులు వెంకట్రాయ నగర్ కాలనీ వాసులు శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తన కాలనీలోని సమస్యలను పరిష్కరిచాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కాలనీలో ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13,14వ డివిజన్ల కాలనీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు పార్లమెంట్ స్థానాలకు దరఖాస్తు



దరఖాస్తును అందజేస్తున్న యాదగిరి

జీడిమెట్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రెండుసార్లు ఏఐసీసీ మెంబర్‌గా అలాగే ఉమ్మడి రాష్ట్రంలో ఏపీసీసీ జనరల్ సెక్రటరీ, టిపిసిసి కాంగ్రెస్ కమిటీలో ఆఫిషియల్ స్పోక్ పర్సన్ డాక్టర్ చింతల యాదగిరి జరగబోయే జనరల్ ఎలక్షన్ కొరకు శనివారం కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్‌లో కలిసి తెలంగాణలో పార్లమెంట్ 17 నియోజకవర్గాల అభ్యర్థులకు దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలలో దరఖాస్తులు పెట్టుకున్నానని తెలి పారు. ఒకటి మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గం, రెండవది వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం, మూడవది భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలలో ఏదో ఒక సీటు కేటాయిస్తే తప్పకుండా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## 16న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి: సిఐటీయు నేత మహేందర్




తుకారాంగేట్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటీయు నేతలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయంతం చేయాలని సిఐటీయు సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టీ.మహేందర్ తెలిపారు. శనివారం తుకారాంగేట్ చౌరస్తాలోని కార్మికుల లేబర్ అడ్డా వద్ద టాయిలెట్స్,మంచినీటి సౌకర్యం కల్పించాలని డామాండ్ చేశారు. కార్మిక చట్టాలను తొలగించి లేబర్ కోడ్‌లను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే సమ్మెను విజయంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు ఆర్.మల్లేష్,రవి, రమేష్, రాజు పాల్గొన్నారు.

## క్రీడలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు

నిజాంపేట్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: క్రీడలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వక్తలు సూచించారు. మేడ్చల్ జిల్లా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శనివారం కాసాని కౌసల్య ఫామ్‌హౌస్‌లో గత మూడు రోజులుగా 49వ జాతీయ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వాహకులు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజుల ఆధ్వర్యంలో కాసాని కృష్ణ ముదిరాజ్, కాసాని కౌసల్య ముదిరాజుల స్మారకార్థం జరుగుతున్న కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా మాజీమంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా శాసనమండలి సభ్యులు శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కెపి వివేకానందగౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలగోపాల్‌రెడ్డి విచ్చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఎలాంటి కోపతాపాలకు దారి ఇవ్వకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి : హన్మంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి శనివారం పాదయాత్ర చేసి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్, సుదర్శన్ రెడ్డి, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఆర్ఆర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దినేష్‌కుమార్

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఎన్‌హెచ్ఆర్) రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దినేష్‌కుమార్ నియమితులైనారు. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్‌హెచ్ఆర్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రశాంత్ రిపిక మాట్లాడుతూ దినేష్‌కుమార్ సారధ్యంలో రంగారెడ్డి జిల్లాలో పౌరులకు న్యాయం జరుగుతుందని, అన్యాయాలపై పోరాటాలను నిర్వహిస్తారని ఆశిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌హెచ్ఆర్‌ను పటిష్టం చేస్తున్నామన్నారు. కడ్తాల్ మండలం లో పిరమిడ్ సమీపంలో వెలిసిన అక్రమ వెంచర్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దేనేష్‌కుమార్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో పౌరులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు దీప్తి నాగేందర్, పి.శిల్ప పాల్గొన్నారు.

## సైకాలజిస్టులు ప్రజలను మానసికంగా చైతన్యవంతం చేయాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సైకాలజిస్టులు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ప్రజలను మానసికంగా చైతన్యవంతం చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ పిలుపునిచ్చారు. అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం డైరీని శనివారం హిమాయత్‌నగర్‌లో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సైకాలజిస్ట్‌లకు కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఆనేక మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైన సైకాలజిస్టుల న్యాయమైన డిమాండ్లను అమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, కోశాధికారి డాక్టర్ శ్రీపూజ, వైదేహి, విజిత, ఎస్.అనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్దంగా అభివృద్ధి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

అల్వాల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: అభివృద్ధిని ప్రణాళికాబద్దంగా కొనసాగిస్తామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం డివిజన్ పరిధిలోని చిత్తారయ్య కాలనీలో అధికార యంత్రాంగంతో కలిసి ఆమె పాదయాత్ర చేశారు. పార్కు అభివృద్ధి, సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపుతామని ఇందుకు ప్రజలు సహకరించాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయలుతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. భవిష్యత్తులోనూ నిరంతరాయంగా ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ రంజిత్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చందు, శేఖర్, సందీప్, ఆరుణ్, ప్రేమ్, జామ, మహేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయంటే కారణం కె.వి.రమణాచారి



ఆర్.రేఖ భాగవాతారిణిలను సత్కరిస్తున్న విశ్రాంత ఐపీఎస్ అధికారి, ప్రముఖ సాహితీవేత్త రావులపాటి సీతారామారావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: హైదరాబాద్‌నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయంటే దానికి ముఖ్య కారకులు డాక్టర్ కె.వి.రమణాచారి అని విశ్రాంత ఐపీఎస్ అధికారి, ప్రముఖ సాహితీవేత్త రావులపాటి సీతారామారావు అన్నారు. శనివారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకర మఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని హరికథా మహోత్సవాల సందర్భంగా రంగారెడ్డిజిల్లాకు చెందిన భాగవతారిణి ఆర్.రేఖ ఆధ్వర్యంలో 'వినాయక విజయం' అంశంపై హరికథాగాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రావులపాటి సీతారామారావు మాట్లాడుతూ ప్రాచీన కళాకారులైన కళలను పోషించడానికి తనవంతు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ కె.వి.రమణాచారి అని అన్నారు. హరికథ పండితులకు పామరులకు ఒక వారధి లాంటి దన్నారు. మన సంస్కృతిని సుసంపన్నం చేసేటువంటి అతి ప్రాచీన కళారూపం హరికథ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ప్రముఖ రచయిత, పాత్రికేయుడు జి.వల్లీశ్వర్, శంకరమఠం శాఖాధిపతి కె.కృష్ణారావు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 16 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కాచిగూడి డివిజన్‌లోని లింగంపల్లిలోగల గణేష్ దేవాలయం వద్ద 16 లక్షల నిధులతో చేపట్టిన డ్రైనేజీ లైన్ పనులకు శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేటర్ ఉమారమేష్‌యాదవ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సంబంధిత అధికారులు, డివిజన్ అధ్యక్షుడు బీష్మాదేవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఖైరతాబాద్‌లోని రోడ్ ట్రాన్స్ అథారిటీ కార్యాలయంలో ఉచిత వైద్య ఆరోగ్యశిబిరాన్ని నిర్వహించింది. స్మార్ట్‌విజన్ ఐ హాస్పిటల్, కోవ్ డెంటల్ హాస్పిటల్, డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని రవాణా జాయింట్ కమిషనర్ సి.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. దాదాపు 200 మంది ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు పాల్గొని వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ రాంచందర్, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జున్, శ్రీనుబాబు, రుబీనా పాల్గొన్నారు.

## 5న క్రిస్టియన్ జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సు

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ క్రిస్టియన్ జెఎసి ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని జెఎసి ఛైర్మన్, పాస్టర్ జిలకర రవికుమార్ తెలిపారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డా.మల్లు రవి, బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే




హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, హిమాయత్‌నగర్ ఎంఆర్ఓ కార్యాలయంలో ఎంఆర్ఓ సంధ్యారాణి కలిసి ఆరుగురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేష్‌యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పాతబస్తీ బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : పాతబస్తీ పూల్‌బాగ్ ప్రాంతానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు లాల్‌దర్వాజ శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఛైర్మన్ బాలిశెట్టి లెనిన్ బాబు తన అనుచరులతో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు లెనిన్ బాబు,నరేష్ రెడ్డి,రవీందర్ రెడ్డి,శివ,యాదగిరి,బంటి,నరేందర్‌లు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై యువత కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,వెంకటేష్ ముదిరాజ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేనీ,మహ్మద్ ఇక్బాల్,టి.చంద్రశేఖర్,అబేద్ అలీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నరేంద్రనగర్ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజక వర్గంలోని నరేంద్రనగర్ పార్కు ఆధునీకరణలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పరిశీలించారు. పురోగతిపై అధికారులతో చర్చించారు. పార్కు పనులు 60 శాతం పూర్తైనాయని అధికారులు ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు సంబంధిత అధికారులు, ప్రవీణ్‌కుమార్, దివ్య, భాస్కర్, మాజీ కార్పోరేటర్ వనం రమేష్, డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రముగ్దులను చేసిన చిన్నారుల నృత్యప్రదర్శనలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చిన్నారులు నిర్వహించిన నృత్యాంశాలఉ అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. బుడిబుడి నడకలతో చిన్నారులు చేసిన నృత్యాలు ఆహుతులైన ప్రేక్షకులతో పాటు పిల్లల తల్లిదండ్రులను కూడా ఎంతో ఆకట్టుకుంది. నల్లకుంట టైం కిడ్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు స్కూల్ హెడ్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులను ఇప్పటి నుండే వివిధ అంశాలపై అవగాహన, ప్రోత్సాహాన్ని అందిస్తే భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉంటుందని అన్నారు. స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం



ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ భాద్యతలు స్వీకరించిన మహ్మద్ షబ్బీర్ అలీని కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్ అభినందిస్తున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ భాద్యతలు స్వీకరించిన మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీని శనివారం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండ అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతి కోసం పాటు పడుతుందని ఆయన తెలియజేశారు.

# ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ విజయం తథ్యం

## టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



చల్లావంశీచంద్‌రెడ్డిని కలిసి సంఘీభావం తెలుపుతున్న టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి03, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజ యం సాధిస్తుం దని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. దేశం లో బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, సుస్థిర, సమర్థవంతమైన పాలన కోసం ప్రజలు కాంగ్రెస్ వైపు ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటామని, ఉమ్మడి పాలమూర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుం టుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన పాలమూర్ న్యాయ్ యాత్రలో శనివారం ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని చల్లాకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయిళ్ళ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సీఎం రేవంత్‌రెడ్డి పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. చల్లా వంశీచం ద్‌రెడ్డి చేపట్టిన పాలమూర్ న్యాయ్ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌తోనే ప్రగతి సాధ్యమనే భావనను ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయిళ్ళ పేర్కొన్నారు. దేశ ప్రగతి కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్రను స్ఫూర్తిగా తీసుకుని చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూర్ న్యాయ్‌యాత్ర చేపట్టడం హర్షనీయమన్నా రు. ప్రజల వద్దకు వెళ్ళినప్పుడే వారి కష్టాలు తెలుస్తాయని, ప్రజల చెంతకు చేరడం వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు ను కోరుకున్న విధంగానే దేశప్రజలు కూడా బీజేపీ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. చల్లా వంశీచంద్‌రెడ్డి యాత్ర మరింత విజయవంతంకావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. చల్లాను కలిసిన వారిలో శేఖర్‌గౌడ్, హీరాసింగ్, తులసీరామ్, రామునాయక్ ఉన్నారు.



సన్నిధానం నిర్మాణం కోసం 151 సిమెంట్ బస్తాల కోసం చెక్కు ఇస్తున్న పురేందర్‌గౌడ్

## అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణానికి 151 సంచుల సిమెంట్ విరాళం

### దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు

**నందిగామ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** నందిగామ మండలం రంగాపూర్‌లో గురుబ్రహ్మ శ్రీ సతీష్ నాయక్ గురుస్వామి ఆశాస్సులతో నూతనంగా నిర్మిస్తున్న సన్నిధాన నిర్మాణానికి కొత్తూరు మండల కేంద్రానికి చెందిన గంగా వైన్స్ పురేందర్ గౌడ్ శనివారం 151 సంచుల సిమెంట్‌ను అందజేస్తున్నట్లు అయ్యప్ప భక్త కమిటీ బృదానికి చెక్కు రూపంలో అందజేశారు. రంగాపూర్ గ్రామానికి చెందిన ఏనుగొండ శ్రీనివాస్‌గౌడ్ రూ.51 వేలు, ఫ్రెండ్స్ రియల్ ఎస్టేట్ 51 సంచుల సిమెంట్ విరాళంగా ఇచ్చారు. తాటిగడ్డ తండాకు చెందిన గురుస్వామి జటావత్ లక్ష్మణ్ నాయక్ రూ.11 వేల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన దాతలకు శ్రీ అయ్యప్ప సన్నిధానం కమిటీ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకోలు శేఖర్ గౌడ్, నవాబుపేట శ్రీనుగౌడ్ మల్లెల గణేష్ జింకల నాగేందర్ డీజే లింగం కల్వకోలు యాదయ్య కావలి కృష్ణ కవలి సాంబయ్య రంగాపూర్ అయ్యప్పగురుస్వాములు జూకారం లక్ష్మణ్ నవాబ్‌పేట రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



సంఘటనా స్థలాన్ని పరిశీలస్తున్న సిఐ రామకృష్ణ, సంతోష్‌కుమార్

**ధారూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జయమ్మ (27) అదే గ్రామానికి చెందిన బాలకృష్ణతో ఎన్మిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసు కుంది. వీరి ఎనిమిదేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే కొంతకాలంగా వీరిద్ధరి మధ్య మనస్పర్థాలు రావడంతో తరుచూ గొడవ పడేవారు. అయితే శుక్రవారం సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య తో గొడవపడ్డాడని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం జయమ్మ ఇంట్లో మృతి చెంది ఉన్నట్లు కు టుంబసభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా సిఐ రామకృష్ణ ఎస్ఐ సంతోష్‌కమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీ లించారు. అయితే బాలకృష్ణనే జయమ్మను హత్య చేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దరా ్యప్తు చేస్తున్నట్లు సీఐ ఎస్సైలు తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



విద్యార్థులకు మద్యహ్నా బోజన సామాగ్రిని అందజేస్తున్న దాతలు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 3,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మద్యహ్నా భోజన సామాగ్రి ప్లేట్లు, గ్లాస్, వాటర్ బాటిల్, లంచ్ బ్యాగ్‌లను అందజేశారు. గ్రామానికి చెందిన అభిలోద్దిన్, సానియా ఫిర్దోషిలు విద్యార్థులకు మద్యహ్నా భోజన సామాగ్రిని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తులషికృష్ణ, ఉపాధ్యా యుడు శేఖర్‌గౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అఖిలోద్దిన్, సానియా ఫిర్దోషిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిఏపారు. మాజి సర్పంచ్ కవితా గోపాల్‌రెడ్డి, రహిమొద్దిన్, నూర్జాహాన్, అలివేలు, ఖరిమొద్దిన్, అజారుద్దిన్, రాములమ్మ, నర్సమ్మ, అనిత పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం మేము సైతం ప్రేరణ కార్యక్రమం



కార్యక్రమంలో పెంటన్నను సన్మానిస్తున్న దృశ్యం

**చౌడపూర్ ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు,యువతలో మార్పు కొరకు ,భవిష్యత్తులో జీవిత లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రేరణ కలిగించడానికి మేము సైతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యువ నాయకుడు పెంటన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెంటన్న నేతృత్వంలో మేము సైతం కార్యక్రమాన్ని ,మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్ ఆకర్షణీయంగా విద్యార్థులకు ప్రేరణ ఉపన్యాసాలను వినిపించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి,జీవిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలి,తల్లిదండ్రుల పట్ల ఎలాంటి బాధ్యత వ్యవహరించాలి అనే అంశాలపై సేవక్ కుమార్ విద్యార్థులకు చక్కగా వివరించారు.అనంతరం ప్రభుత్వం పాఠశాల పేద విద్యార్థుల కొరకు ,ఎలాంటి స్వార్థం లేకుండా ఎంతో వ్యంతో ప్రేరణ తరగతులను నిర్వహిస్తున్న యువ నాయకులు పెంటన్నను పలువురు సత్కరించి అభినందించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్యా,బ్లాక్ బి అధ్యక్షుడు భరత్,నాయకులు వెంకటయ్య గౌడ్,నరసింహ నాయక్,సలీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సార్వభౌమ రేటింగ్ మెథడాలజీ ఆవిష్కరణ

కేర్ ఎడ్జ్ రేటింగ్స్ తన వివరణాత్మక సార్వభౌమ రేటింగ్ మెథడాలజీని ఆవి ష్కరించింది. ఇది ప్రపంచ రేటింగ్ స్థాయిలో సార్వభౌమ రుణజారీ దారుల క్రెడిట్ ప్రొఫైల్‌ను అంచనా వేయడానికి ఉపయోగించబడుతుంది. ఈ సందర్భంగా కేర్ ఎడ్జ్ రేటింగ్స్ సీఈఓ మెహుల్ పాండ్యా మాట్లాడుతూ గ్లోబల్ నాలెడ్జ్ బేస్ట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగే దిశగా తమ ప్రయాణంలో ఇదొక ముఖ్యమైన ముందడుగన్నారు.



సమ్మె నోటీసులు అందిస్తున్న నాయకుడు తదితరులు

## సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయూ

**కొందుర్గు, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :** దేశ వ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా తాము ఈ నెల 16 నుంచి సమ్మెలో పాల్గొంటామని సీఐటీయూ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి లాలయ్యకు శనివారం మండల పరిషత్ ముందు పంఆయతీ పారిశుద్ధ్య కార్మికులు నోటీసులు అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులు జయమ్మ, అమృత, రాంచంద్రయ్య, మంజుల, సత్యమ్మ, భాగమ్మ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మేడ్చల్, ఫిబ్రవరి 3. ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందఇన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని అత్వెల్లి గ్రామ సమీపంలో 44వ జాయతీ రహదారిపై శనివారం గుర్తు తెలియని ఓ వ్యక్తి రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్రవాహనం..డీసీఎం ఢీ యువకుడి మృతి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** ద్విచక్రవాహనం,డీసీఎం ఢీ కొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండల రేగడిమైలారం గ్రామం జాతీయ రహదారి 163పై చోటుచేసుకుంది.ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కొడంగల్ వైపు వస్తున్న డీసీఎం డ్రైవర్ అజాగ్రత్త వలన గురుమిట్కల్ నుండి పరిగివైపు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంను బలంగా ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్ళుతున్న అమరేందర్‌రెడ్డి వయస్సు (21)సంఘటన స్థలంలోనే మతిచెందడం జరిగిందన్నారు.డీసీఎంలో ప్రయాణిస్తున్న సంగీత ఆమే కుమారునికి రక్తగాయాలు కావడం జరిగిందన్నారు.పోస్టుమార్టం కోసం మృతదేహంను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందనిమృతుని అన్న నరేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగించడం జరుగుతుందని ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటన వాయిదా

**కొడంగల్,ఫిబ్రవరి 3ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ పర్యటన వాయిదా పడిందని కడా ప్రత్యేకాధికారి వెంకటొరెడ్డి తెలిపారు.ఈనెల 5న కొడంగల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలతో పాటు కోస్గీలో బహిరంగ సభ ఏర్పాట్లకు సంభందించి ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు.కాగా సీఎం రేవంత్‌రెడ్డి బిజీ షెడ్యూల్ కారణంగా కొడంగల్ పర్యటన వాయిదా పడినట్లు తెలిపారు.ఇదిలావుండగా వివిధ వైద్య, విద్యాసంస్థల ఏర్పాటుకు సంభందించి స్థల సేకరణలో జాప్యం కారణంగానే సీఎం పర్యటన వాయిదా పడినట్లు విశ్వసనీయ సమాచారం.అయితే ఈనెల చివరలో సీఎం కొడంగల్‌లో పర్యటన ఉంటుందని సమాచారం.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

**షాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారత్ కాలనీలో గల గణపతి ఆంజనేయస్వామి దేవాలయంలో జస్టిస్ కొండా మాధవరెడ్డి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గీతా జ్ఞాన యజ్ఞంలో భాగంగా హోమం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆధ్యాత్మిక వేత్తలు లక్ష్మీకాంత్‌రెడ్డి, సురేష్, అంజిరెడ్డిలు హిందూ ధర్మంపై ప్రజలకు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భగవద్గీత చదవడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని మనిషి మనిషిలా బతకడం నేర్పేదే భగ వద్గీత అన్నారు. గీతను చదవడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. సూచించారు. రామాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## గూడూరులో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**కందుకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గూడూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు విద్యాశాఖ అధికారులుగా, ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా అయా ప్రాత్రలను పోషించి ఒకరోజు పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులకు అయా సబ్జెక్టులలో బోదనచేసి ఉపాధ్యాయుల భాద్యతలు ఎలాఉంటాయో అనుబూతిపొందారు. విద్యాశాఖ అధికారులుగా, ఉద్యోగులుగా వ్యవహరించి పాఠశాలనిర్వహన బాద్యతలు ఎలా ఉంటాయో భాద్యతలను అనుభవాలను పంచుకున్నారు. స్వయంపాలన దినోత్సవం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హరిప్రియ, డిఇఓగా శ్రీజ, ఎంఇఓగా ఉషా, అనె విద్యార్థులు భాద్యతలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అయూబ్, మృణాళిని, వెంకటేశం, యండి బషీర్, శ్రీదేవి, ఓంకారం తదితరులు పాల్గొన్నారు.



స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకున్న గూడూరు ఉన్నతపాఠశాల విద్యార్థులు



నియామక ప్రతం అందుకుట్టున్న చైర్మన్ జయకృష్ణ

## పీఏసీఎస్ చైర్మన్ కాంగ్రెస్ హస్తగతం

### చైర్మన్‌గా జయకృష్ణ,ఉపాధ్యక్షులుగా కృష్ణ

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ నాయకులు జయకృష్ణ పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికవడంతో మెట్లకుంట పీఏసీఎస్ కాంగ్రెస్‌పార్టీ హస్తగతమైంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చైర్మన్‌గా ఉన్న విష్ణువర్ధన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మాణంను శుక్రవారం ప్రవేశపెట్టాడంతో 13మంది సభ్యులలో ఒకరు మరణించడం,అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైస్‌చైర్మన్ కృష్ణ,సభ్యులు వెంకటయ్య కాంగ్రెస్‌పార్టీలో చేరారు.అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతో సీఎం సొంత నియోజకవర్గంలో పలువురు డైరెక్టర్లు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ప్రస్తుతం 13మంది డైరెక్టర్లకుగాను వైస్‌చైర్మన్ కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి,వెంకటయ్యగౌడ్,రతన్‌నాయక్,శ్రీనివాస్,ఖాలీల్‌పాష,సత్యమ్మ,వెంకటమ్మ జయకృష్ణకు 9మంది సభ్యులు అవిశ్వాస తీర్మానంకు అనుకూలంగా చేతులెత్తి ఏకగ్రీవంగా చైర్మన్ ఎన్నికకు మద్దతు తెలపడం జరిగిందన్నారు.అలాగే చైర్మన్ విష్ణువరదన్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు సభ్యులు గైర్హజరు కావడం జరిగిందన్నారు. శనివారం ఉదయం 11గంటలకు నూతన చైర్మన్‌గా ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రంను అందజేయడం జరిగిందని అధికారులు ఈశ్వరయ్య, విక్రమ్, వినయ్‌కుమార్ తెలిపారు.పీఏసీఎస్ అభివృద్ధి కోసం కృషిచేస్తా నని జయకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు, అధికారులు,నర్సిములుగౌడ్, దుద్యాల్ మండల గౌరవ అధ్యక్షులు పుర్ర పెంటయ్యయాదవ్,రాంచంద్రరెడ్డి, శేఖర్,రాజేష్‌రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు వెంకట్‌రాములు గౌడ్,పార్టీ జిల్లా నాయకులు అంజిల్‌రెడ్డి, దేశ్యానాయక్,సంతోష్, వెంకట్‌రెడ్డి,మల్లేషం, వీరేశలింగం, అంజి, సంతోష్‌కుమార్, మల్లీకార్జున్,దేశ్యానాయక్,సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలి



వినతిపత్రంను అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీసవేతనాలను అమలు చేయాలని బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రంలో వినతిపత్రం అందించడం జరిగిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం కనీసం 26వేల వేతనం ఇవ్వడంతోపాటు 4లేబర్ కోడ్‌లను రద్దుచేయాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకంను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వారాదని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయారదని అన్నారు.విద్యార్థులకు అందించే గుడ్డుకు అదనంగా ధరను చెల్లించి గ్యాస్ సబ్సిడీని ఇవ్వాలన్నారు.ప్రభుత్వం కార్మికులకు గుర్తింపుకార్డులను ఇవ్వడంతోపాటు ప్రొసిడింగ్ ఆర్డర్లను ఇవ్వాలన్నారు.అక్రమ తొలగింపు వంటషెడ్ల నిర్మాణం,ప్రమాద భీమా,పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యంను కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సరిత, రాములమ్మ,బుజ్జమ్మ,వెంకటమ్మ,సుశీలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** విద్యార్థులే ఉపాధ్యాయులైన సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్‌లో స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేకంగా తయారై తమ తోటి విద్యార్థులకు పాఠ్యంశాలను భోదించడంతో చాలా సంతోషించారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విద్యార్థులు తెలుసుకున్నారు.ఇందులో జిల్లా కలెక్టర్‌గా అజయ్, విద్యాధికారిగా రాహుల్,జీఎచ్‌ఎంగా వీణ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జీఎచ్‌ఎం హరిలాల్,పీడి పాపిరెడ్డి,ప్రశాంత్‌కుమార్, శివరాజ్, మల్లీకార్జున్, వెంకటయ్య, నమ్యానాయక్,వ్యయమా ఉపాధ్యాయులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు.

## వ్యక్తి మృతి..అనుమానంతో ఫిర్యాదు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో ఒవ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హైదరాబాద్ అంబర్‌పేట్‌కు చెందిన దక్షత కృష్ణ (48) గురువారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి శు క్రవారం ఉదయం 9 గంటలకుకు ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి కింద పడిపోయారు. స్థానికులు గమనించి అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది చేరుకొని అతని ఆసుపత్రికి తరలించగావైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. మృతుని భార్య దుర్గ వచ్చి మృతిపై అనుమానం ఉందని ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఈమేరకు పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని కృష్ణ కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.



సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

## నిరంతరం ప్రజాసేవకే అకింతం

### గ్రామసర్వతో ముఖఅభివృద్ధి ధ్యేయం : పద్మావతి అనంతరెడ్డి

**శంషాబాద్ ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** నిరంతరం ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తానని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి స్పష్టం చేశారు.సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోవడంతో స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన మండల వ్యవసాయ అధికారి కవితకు శనివారం బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ...గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు రెండు సార్లు అం దించారని ఏమిచ్చిన వారి రుణం తీర్చుకోలేనిదని అన్నారు.గ్రామస్తులు తనపై వచ్చిన అపారమైన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి ఇంటికి మంచినీళ్ల ప్రతి గల్లీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చెన్నకేశవ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేయడం పూర్తిగా సంతృప్తినిచ్చిందని అన్నారు.సర్పంచ్‌గా ఉన్నా లేకున్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి సేవ చేస్తానని ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్,గ్రామపంచాయతీ సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్టెల బిక్షపతి యాదవ్,పంచాయతీ సభ్యులు సారా మాధూరి బాలరాజ్,గౌతమ్ బాబు,సారా లక్ష్మి జంగయ్య, మోకిలా అరుంధతి వీరారెడ్డి,కాటారం రాఘవేందర్ గౌడ్,రామగళ్ల అమృత నాగయ్య,ఫిరంగి సురేష్,బుర్రమోని మల్లేష్ యాదవ్,వట్టేల అనసూయ కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలి

### బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి



క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త:** క్రీడల్లో రాణించేందుకు క్రీడాకారులు నిత్యసాధన చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో శనివారం పన్నాల కొండల్ రెడ్డి ఆర్థిక సహాయంతో క్రికెట్ టోర్నమెంటు ప్రారంభోత్సవం జరిగింది. ఈ టోర్నమెంటులో మొత్తం పది జట్లు పాల్గొంటున్నట్లు క్రీడా నిర్వహకులు తెలిపారు. యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, నాయకులు దొంకెని బిక్షపతి గౌడ్, బొడిగే శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పి. రమేష్, కొలిచేలిమే వీరేశం, కవాడీ వామన్ రెడ్డి, కందకట్ల దయాకర్ రెడ్డి, వినయ్ రెడ్డి, రాయల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న రవిశేఖర్‌రెడ్డి

**పాపన్నపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని మాతను శనివారం కంజ్యూమ ర్ రైట్స్ ఫోరం జాతీయ కార్యదర్శి (ఎంఆర్‌జీ) డాక్టర్ పివి రవి శేకర్‌రెడ్డి దర్శిం చుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రవిశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి శేఖర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఎంపి నిధులతో లాల్‌సింగ్ తండాలో హైస్‌లైటు

**పుల్కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంప బిబి పాటిల్ నిధులతో మండలంలోని లాల్‌సింగ్ తండాలోని భవాని సేవాలాల్ మందిరం వద్ద ఏర్పాటు చేసి హౌమాస్ లైటును బిఆర్ఎస్ నాయకులు గిరిజనులతో కలిసి శనివారం ప్రారంభించారు ఈంసదర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామా లు అభివృద్ధి బాటపట్టాయని గుర్తు చేశారు. తండాకు హైమాస్ లైటు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎంపి బిబి పాటిల్‌కు తండ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈశ్వర, నాయకులు పవన్, రవి, దినేష్ నాయక్, తండా పెద్దలు ఓంసింగ్ నాయక్, ధన్‌సింగ్ నాయ క్, కుభ్యకిర్య కిషన్, దుద్గేష్, మోహన్, గోవింద్‌రావు, మేగరాజ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DIST. JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B NAGAR
I.A No. 93 OF 2022
In
O.S.NO.128 OF 2023
Between:
Bayani Nagamani & Another ...Petitioners /Plaintiffs
AND
Ponna Ravinder & Others ...Respondents/Defendants
To,
11. M/s. EIPL INFRA PROJECTS, (PAN: AAHFE8356L) a registered partnership firm having its registered office at Sy.No. 476/P, ORR Gandipet Circle, besides Narsingi flyover, Manchirevula Village, Gandipet Mandal, R.R.Dist.-500089, represented by its partner: M. RAMESH REDDY S/o. M. Satyanarayana Reddy, Aged about: 59 years, Occ: Business, R/o. Villa No. 45, Villa Scapes, Gandipet Village & Mandal, R.R. Dist, T.S-75.
NOTICE
Please take notice that the Petitioners/Plaintiffs had filed the above suit for Partition and Separate possession against the respondents/ defendants herein and same is coming for appearance of the above respondent/ defendant No.11 and it is posted on 20.02.2024 by the Hon'ble Court for your appearance on 20.02.2024, therefore you appeared before this Hon'ble Court through personally or through authorized counsel or otherwise, the matter will be adjudicated in due process of law. Hence this notice.
//BY ORDER OF THE COURT//
Sd/- K. PANDU RANGA REDDY
Advocate
Flat No. B1, 'B'Block, Lakshminivas Durga Enclave, R.K. Nagar, Attapur, Rajendranagar, Hyderabad-48
Mobile: 9848078254

IN THE COURT OF THE HON'BLE III ADDL. DIST. JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B NAGAR
I.A No. 94 OF 2022
In
O.S.NO.128 OF 2023
Between:
Bayani Nagamani & Another ...Petitioners /Plaintiffs
AND
Ponna Ravinder & Others ...Respondents/Defendants
To,
11. M/s. EIPL INFRA PROJECTS, (PAN: AAHFE8356L) a registered partnership firm having its registered office at Sy.No. 476/P, ORR Gandipet Circle, besides Narsingi flyover, Manchirevula Village, Gandipet Mandal, R.R.Dist.-500089, represented by its partner: M. RAMESH REDDY S/o. M. Satyanarayana Reddy, Aged about: 59 years, Occ: Business, R/o. Villa No. 45, Villa Scapes, Gandipet Village & Mandal, R.R. Dist, T.S-75.
NOTICE
Please take notice that the Petitioners/Plaintiffs had filed the above suit for Partition and Separate possession against the respondents/ defendants herein and same is coming for appearance of the above respondent/ defendant No.11 and it is posted on 20.02.2024 by the Hon'ble Court for your appearance on 20.02.2024, therefore you appeared before this Hon'ble Court through personally or through authorized counsel or otherwise, the matter will be adjudicated in due process of law. Hence this notice.
//BY ORDER OF THE COURT//
Sd/- K. PANDU RANGA REDDY
Advocate
Flat No. B1, 'B'Block, Lakshminivas Durga Enclave, R.K. Nagar, Attapur, Rajendranagar, Hyderabad-48
Mobile: 9848078254



మైసమ్మగుట్టకాలనీలో బాలుడి శస్త్రచికిత్సకు ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కెటిఆర్

## బాలుడి శస్త్రచికిత్సకు కెటిఆర్ రూ.లక్ష సాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):** ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్టకాలనీకి చెందిన ఓబాలుడి శస్త్రచికిత్సకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్షరుపాయలు ఆర్థికసాయం అందించారు. మైసమ్మగుట్టకాలనీకి చెందిన కొమ్మిరి శేషు కుమారుడు ప్రదీప్ (7) మెదడు, చెవికి సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా గతంలో స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులు లక్షన్నర రుపాయల వరకు ఆర్థికసాయం చేయగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ ద్వారా రూ.6 లక్షలు శస్త్రచికిత్సకు అందించారు. బాలుడు ప్రదీప్‌కు మాజీ మంత్రి కెటీఆర్ లక్ష రుపాయలు ఇవ్వడం పట్ల అతని తండ్రి శేషు కృతజ్ఞతలు తెలియజేశారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ సుంకరి రాజు, మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి, కౌన్సిలర్ అంజనేయులు ఉన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు విరాళం

**దోమ.ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.** మండల పరిదిలోని మల్లేపల్లి గ్రామములో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయము అబివృద్దికి వివిద గ్రామాల ప్రజలు విరాళం అందిస్తున్నారు.పరిసర ప్రాంతాలవారుదేవాలయము మరింత అబివృద్ది జరగడం కోసం ప్రయత్నం చేస్తున్నారు.నరసింహస్వామి భక్తులు,ప్రజలువిరాళం అందించేందుకు ముందుకు వస్తున్నారు.శనివారంనాడు మండల పరిదిలోని అనంతరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనంతరెడ్డి దేవాలయము అబివృద్ది కోసం ఆలయ నిర్వహకులకు పదివేలు అందజేశారు.దేవాలయము అబివృద్ది అందరు ముందుకు వచ్చి విరాళాలు,సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమము లో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శనివారం ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం కార్యాలయ ఆవరణలో అధ్యక్షులు బర్ల కిష్టయ్య ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానికను ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, బేతాల నర్సింగ్‌రావు, సంఘం మాజీ అధ్యక్షులు బర్ల హరిశంకర్, బర్ల రాధాకృష్ణ, కార్యదర్శి శ్రీశైలం, శంకర్, పోచయ్య, బర్ల అంజనేయులు, రవి, బలరాం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పైకి వచ్చిన నేత మా నాయకుడు

**- ఎమ్మెల్యే వీరాభిమాని లింగారెడ్డిగూడ ఆశోక్**



ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని అందజేస్తున్న వీరాభిమాని ఆశోక్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ కష్టపడి పైకి వచ్చిన నేత అని, అలాంటి నాయకుడి అడుగుజాడలో నడవటం మా అదృష్టమని ఎమ్మెల్యే వీరాభిమాని, వ్యక్తిగత కార్యదర్శి లింగారెడ్డిగూడ ఆశోక్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌కు వీరాభిమాని తాను ఎంతో అభిమానంతో తయారు చేయించిన ఎమ్మెల్యే చిత్రపటాన్ని బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సత్కరించి తన అభిమానాని చాటుకున్నారు. ఈ సందర్భంగా వీరాభిమాని ఆశోక్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ఎన్నో రాజీలేని పోరాటాలు చేశారని, పార్టీ అభ్యున్నతికి రాత్రింబవళ్లు కష్టపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే శంకరన్న కష్టానికి ప్రతిఫలం దొరికిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని ఆయన అన్నారు. ఎప్పటికి శంకరన్న అడుగుజాడల్లోనే నడుస్తూ ఆయన వెన్నంటే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు మోహన్, సయ్యద్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

### విప్లవాత్మక మార్పుల కోసం ప్రాజెక్ట్ గగన్ ప్రారంభం

జీరో 21 రెన్యూవబుల్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కేంద్రంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. భారతదేశంలో ఆటో రిక్షా మొబిలిటీ ల్యాండ్‌స్కేప్‌ను సరికొత్తగా పునర్నిర్మించే లక్ష్యంతో ప్రాజెక్ట్ గగన్ ను ప్రారంభించింది. ఇది 3వీలర్ సెగ్మెంట్‌లో విప్లవాత్మక మార్పులను తీసు కువచ్చేందుకు దోహద పడుతుంది. దీని ద్వారా వినూత్న ఉత్పత్తి శ్రేణి ని పరిచయం చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది జీరో21. ఈ సందర్భంగా జీరో21. వ్యవస్థాపకుడు అండ్ సిఈవో రాణిశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ గగన్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నతమ 3వీలర్ కస్టమర్లందరినీ అతి త్వరగా ఈవీలోకి మార్చేందుకు తామొక నివేదికనుఏర్పాటు చేస్తున్నా మన్నారు.

## నియామక ఉత్తర్వులు అందచేయాలి

**-తహసీల్దార్‌కు విఆర్‌ఏల వినతి**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** 61 సంవత్సరాలు నిండిన విఆర్‌ఏల వారసులకు నియామక ఉత్తర్వులు అందచేయాలని విఆర్‌ఏలు, విఆర్‌ఏల వారసులు వినతి చేశారు. మండల కేంద్ర మైన న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయంలో విఆర్‌ఏలు తహ సీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఏ లు పెంటప్ప, శిరోమణి, నాథనేల్, కిరణ్ కుమార్, విజయ్, మల్లప్పలు మాటాడుతూ గత సంవత్సరం ప్రభుత్వం జులై 24న జీవోను విడుదల చేసిందని, అయినా నేటి వరకు తమకు నియామక ఉత్తర్వులు అందించలేదని విచారం వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా గ్రామాల్లో విధులు నిర్వహించామని, వయసు మీద పడటం, ఆరోగ్యం క్షీణించడంతో విధులను అంకిత భావం తో నిర్వహించలేకపోతున్నామని వాపోయారు. ప్రభుత్వం విడు దల చేసిన జీఓ ప్రకారం తమ వారసులకు ఉద్యోగ నియామకం పత్రాలు అందించి తమను ఆదుకోవాలని వారు వినతి చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారీగ అమలు చేస్తుందని, ఈ ప్రజాపాలనలో పేదలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకున్నారని ఆయన అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను తప్పకుండ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని నక్క ప్రభాకర్‌గౌడ్ స్పష్టం చేశారు. శనివారం శామీర్‌పేటలోని ఎన్‌పిజి ఆఫీస్ ప్రాంగణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్‌ను ఆయన చేత పలువురు కట్‌చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎం.సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావు, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, కార్పోరేటర్ టి.అజయ్‌యాదవ్‌లు ఆయనను సన్మానించి అభినందించారు. వీరితో పాటు పలువురు జిల్లా, మండల స్థాయి, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతర పార్టీల నుంచి కూడ కొందరు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి వారు ఘనంగ సన్మానించారు. నక్క ప్రభాకర్‌గౌడ్ అభిమానులు గజమాలతో ఆయనను సత్కరించి సన్మానంలో ముంచారు. నక్క ప్రభాకర్‌గౌడ్ అందరి సమక్షంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. పదవి ఉన్నా లేకున్నా నక్క ప్రభాకర్‌గౌడ్ ప్రజల్లో ఉంటారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఆయనకు మంచి భవిషత్ ఉంటుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు అంత కలిసి నక్క ప్రభాకర్‌గౌడ్ వేడుకల్లో పాల్గొనటం, ఆశీర్వదించినందుకు ఆయన అందరికి దన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు అందరు ఆరోగ్యంగ సుఖ సంతోషాలతో ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందని, గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను అందిస్తుందని తనకు ఆశీర్వాదాలు తెలిపిన ప్రతి ఒక్కరికి నియోజకవర్గ నాయకులకు, ప్రజాప్రతినిధులకు దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎఎంసి మాజీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ జడ్పీటిసి సాయిపేట శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, ఎం.మహేందర్‌యాదవ్, మాజీ సర్పంచులు కె.శంకర్‌గౌడ్, బి.కిషోర్‌యాదవ్, ఎద్దు నాగేశ్‌యాదవ్, బి.సుకన్య సత్యనారాయణగౌడ్, ఎల మల్లేశ్, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దుర్గప్రసాద్, ప్రవీణ్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, నర్సింహ్మా, పలువురు వివిధ మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌ను అభినందించిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

# ఆమనగల్లులో రెండు ఇళ్ళలో చోరీ

**-భయాందోళనకు గురైన పట్టణ ప్రజలు**
**-క్లూస్ టీంతో దర్యాప్తు ముమ్మరం**
**-ముఖ్య కూడళ్ళలో సీసీ కెమెరాలు అమర్చాలి**



శాంతినగర్ కాలనీలో కిష్టమ్మ ఇంటివద్ద వివరాలు సేకరిస్తున్న ఎస్సై బాల్‌రాంనాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి03, ప్రభాతవార్త:** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి రెండు ఇళ్ళలో దొంగతనం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని ఉదయ్‌నగర్ కాలనీ నల్లాలబావి ప్రాంతానికి చెందిన మేదరి యాదయ్య ఇంట్లో కుటుంబసభ్యులు నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి 2గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రహరి గోడ దూకి లోపలికి ప్రవేశించాడు. నిద్రలో ఉన్న యాదయ్య భార్య తోకల అరుణ మెడలో రోల్డుగోల్డు పుస్తెలతాడును లాక్కుని పారిపోయాడు. దీంతో ఉలిక్కిపాటుకు గురైన ఆమె గట్టిగా అరవడంతో గుర్తుతెలియని వ్యక్తి పరారైపోయాడు. భర్త యాదయ్య కేకలు వేస్తూ వెంటపడగా అతడు చిక్కలేదు. కాగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తి యువకుడని, ఫుల్ టీషర్టు ధరించి ఉన్నాడని యాదయ్య పోలీసులకు వివరణ ఇచ్చారు. రోల్డుగోల్డుతోపాటు పుస్తెలు ఉన్నాయని, దాని విలువ రూ. 6వేలు ఉంటుందని బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**-సమీపంలోని మరో ఇంట్లో....**

సమీపంలోని శాంతినగర్ పాతకోట కిష్టమ్మ నివాసంలో కూడా దొంగతనం జరిగింది. ఒంటరిగా నివసించే కిష్టమ్మ రాత్రి సమయంలో రోజూ మాదిరిగానే సమీపంలో ఉన్న తన రెండవ కుమారుడు ఇంటికి వెళ్ళి నిద్రించింది. ఇదే క్రమంలో ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గుర్తించిన గుర్తు తెలియన వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలిసింది. తెల్లవారుజామున కిష్టమ్మ తిరిగి ఇంటికి వెళ్ళగా చోరీ జరిగినట్లు గుర్తించి తన కుమారులకు విషయం చేరవేసింది. ఇంట్లో చొరబడిన దొంగ బీరువా తెరిచి లోపలి లాకర్ ధ్వంసం చేసి నగదు, వెండి, బంగారం ఎత్తికెళ్ళినట్లు బాధితులు తెలిపారు. 25తులాల వెండి కాళ్ళ పట్టీలు, తులంన్నర బంగారు గుండ్ల దండ, కొంత నగదు ఉన్నట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు....**

చాలా రోజుల తరువాత దొంగతనం కేసు నమోదు కావడంతో ఎస్సై బాల్‌రాంనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఉదయమే క్లూస్ టీంను రప్పించి సంఘటన స్థలంలో వివరాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఎస్సై బాల్‌రాంనాయక్ బాధితులను కలుసుకుని పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఆమనగల్లు,కడ్తాల్ సీఐలు వెంకటేశ్వర్లు,శివప్రసాద్‌లు సంఘటన స్థలాలకు చేరుకుని బాధితులతో మాట్లాడి పరిసరాలను పరిశీలించారు.

## మైనార్టీల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

**ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు గుల్షన్**



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం అధ్యక్షులు

**కొడంగల్,ఫిబ్రవరి 3ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే.గుల్షన్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిత్యం వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న ముస్లీంల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.అన్ని వర్గాలతో సమానంగా కొడంగల్‌లో ఉర్దూ ఘర్ షాదీఖానా నిర్మాణం,మైనార్టీ గురుకుల పాఠశాల భవన నిర్మాణం,స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణం తదితర అభివృద్ది పనులకు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే పేద ముస్లీంలకు ఫంక్షన్ హాల్‌లో పెళ్ళిళ్ళు చేసే ఆర్థిక స్తోమత లేకపోవడంతో శిధిలావస్థకు చేరుకున్న ఉర్దూ ఘర్ నిర్మాణం చేపట్టాలన్నారు.అదే విధంగా ముస్లీం విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ కేంద్రాలు,నిరుపేద విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లు,మైనార్టీలకు ఆర్థిక భరోసా కింద ఆర్థిక సహాయం అందించాలన్నారు.సమావేశంలో పార్టీ నాయకులు ఎండీ.సర్తాజ్ హుస్సేన్,సయ్యద్ ముస్తాఫా,ఎండీ.ముర్తూజా, ఎండీ.అజార్, షనావాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రేజింతల్ చేరుకున్న పాత పంటల జాతర

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

జహీరాబాద్ డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) ఆధ్వర్యం లో కొనసాగుతున్న 24వ పాత పంటల జాతర శనివారం మండలంలోని రేజింతల్ గ్రామానికి చేరుకుంది, గ్రామానికి చేరుకున్న జాతరను గ్రామ తాజీ మాజీ సర్పంచ్ ఖుద్బోద్దీన్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిలు గ్రామ రైతులతో కలిసి ఘ నంగా స్వాగతం పలికారు. ఆటపాటలతో అందంగా అలంకరిం చిన ఎడ్ల బండ్లను ఊరేగిస్తూ గ్రామంలో జాతరను నిర్వహించా రు. పాత పంటల్లో అనేక రకాలైన పోషకాలు ఉంటాయని, పా త పంటల భోజనాలతో ఆరోగ్యం పదిలంగా (బిపి, దయా బెటిక్, కిడ్నీ సమస్యలకు దూరంగా) ఉంటుందని జాతర కో- ఆర్డినేటర్ వినయ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ సూప ర్‌వైజర్ కె విజయలక్ష్మి, డిడిఎస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, మంజుల, చిన్న నర్సమ్మ, లక్ష్మమ్మ, పూలమ్మ, చంద్రమ్మ, వినయ్‌కుమార్, కమలమ్మ, మొగులయ్య, నాగమ్మ, చిన్న చంద్రమ్మ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాల కృషి

**కొమురవెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్. ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీలు అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ(ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ అధ్వర్యంలో కొండ పాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మత్స్యకారులు అర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. సంఘాల బలోపేతంతో దళారీ వ్యవస్థను నియంత్రించడం జరుగుతుందన్నారు. ప్రకృతి పర్యావరణ సంస్థ అధ్యక్షులు మాధవరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో గీస భిక్షపతి, ఉల్లంపల్లి కర్ణాకర్,నారదాసు ఈశ్వర్,తిరుపతి పాల్గొన్నారు.



అడ్వైజరీ కమిటీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# మెరుగైన వైద్యం అందించాలి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- అడ్వైజరీ కమిటీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :** ప్రభుత్వ ఆసుపత్రులకు నిరుపేదలే అధికంగా వస్తారని వారికి మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం వైద్యులుగా మీ బాధ్యత అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో అడ్వైజరీ కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై ఆసుపత్రిలోని వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సమస్యలపై డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వైద్యులతో మాట్లాడుతూ... పేద ప్రజకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా మహిళలు ప్రసవం కోసం ఆసుపత్రికి వస్తే వారిని మెరుగైన వైద్యం పేరుతో ప్రైవేటు ఆసుపత్రులకు తరలించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ పద్దతి మానుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డాక్టర్లువ్యవహరిస్తున్న తీరుతో పేద ప్రజలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని, ఇకనైనా ఈ పద్దతి మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం అయితే సహించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్‌గౌడ్, నాయకురాలు రమాదేవి, సీనియర్ నాయకుడు మహ్మద్ అలీ బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో భారత్ బంద్ గోడ పత్రిక ఆవిష్కరణ

**చౌటకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శివంపేట బీరు పరిశ్రమలో (సిబిఎల్) నిర్వహించిన సమావేశంలో 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల-గ్రామీణ భారత్ బందును పురస్కరించుకుని గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసన్న లు మాట్లాడుతూ ప్రజలపై మోపుతున్న పన్నుల భారాన్ని, అధిక ధరలను నియంత్రించాలని, కనీస వేతనం 26వేల రూపా యలు ఇవ్వాలని, కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతు సమ స్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ సిబిఎల్ కార్మిక వర్గం సంతకాల సేకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి రాములోరి ప్రసాదం

**ఝరాసంగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య శ్రీ రామజన్మ భూమి (రాముల వారి) ప్రసాదాన్ని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల్లోని ప్రతి ఇంటికి పంపిణి చేసేందుకు పూనుకోవడం అభినందనీయమని దత్తగిరి మహరాజ్ ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహరాజ్ (అప్పగా రు), ఉత్తర పీఠాధిపతి మహంత డాక్టర్ సిద్దేశ్వర స్వామిలు అన్నారు. శనివారం అయోధ్య నుంచి తీసుకువచ్చిన ప్రసాదాన్ని ఇంటింటికి పంపిణి చేసే కార్యక్రమాన్ని అవదూతగిరి మహరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ట్రస్ట్ ఇంచార్జి టి కృష్ణారెడ్డి, నాయకులు లక్ష్మి పాల్గొన్నారు.



జగ్గంగూడకు చెందిన చంద్రశేఖర్ మృతిచెందటంతో బాధిత కుటుంబానికి నాటి తోటి పూర్వ విద్యార్థులు స్నేహితులుగ ఆర్థిక సహాయం అందించిన దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పూర్వ విద్యార్థులు, తోటి స్నేహితులుగ చేయూత**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు తోటి మిత్రుడు చంద్రశేఖర్ మృతిచెందటంతో బాధిత కుటుంబానికి తోటి స్నేహితులుగ పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆర్థిక సహాయంగ 80వేల రూపాయలు నగదు, ఆరు నెలలకు సరిపోను నిత్యావసర సరుకులను అందజేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడకు చెందిన చంద్రశేఖర్ అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001బ్యాచ్ పదవతరగతి చదువుకున్నారు. ఇటీవల చంద్రశేఖర్ మృతిచెందటంతో బాధిత కుటుంబాన్ని తోటి స్నేహితులుగ పూర్వ విద్యార్థులుగ ముందుకు వచ్చి వారు ఆ బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయంగ 80వేల రూపాయలు నగదు, నిత్యావసర సరుకులను వారి ఇంటికి వెళ్లి తోటి స్నేహితులు బాధితులకు అందజేశారు. వారికి అండగ ఉంటూ చేయూతగ వారు నిలిచి ఆదుకున్నారు. జగ్గంగూడలో నివాసం ఉంటూ అలియాబాద్ స్కూల్‌లో చదువుకున్నట్లు వారు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకున్న నాటి పూర్వ విద్యార్థులు,తోటి స్నేహితులందరికి ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు.

## ఉద్దెమర్రిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



ఉద్దెమర్రిలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**

ఉద్దెమర్రి గ్రామంలో కమ్యూనిటీ డవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి శుద్ధి కేంద్రం (వాటర్ ప్లాంట్)ను ప్రారంభించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో కమ్యూనిటీ డవలప్‌మెంట్ ఫౌండేషన్ చేయూతతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించటానికి వాటర్ ప్లాంట్‌ను కమ్యూనిటీ డవలప్‌మెంట్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొత్త శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగ కొత్త శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రజలు అందరు కూడ శుద్ధి చేసిన సురక్షితమైన మంచినీరును త్రాగి ఆరోగ్యంగ ఉండాలని 24గంటల పాటు కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్‌సింగ్, గ్రామ పెద్దలు బిఆర్‌ఎస్ నాయకులు యాంజాల రవీందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కె.బలవంతరెడ్డి, మధుయాదవ్, సంజీవ్‌యాదవ్, కృష్ణమూర్తిగౌడ్, గ్రామ ప్రజలు, కమ్యూనిటీ డవలప్‌మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ మొత్తం తప్పకుండా పాటించాలి

**-శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి చంద్రశేఖర్ రెడ్డి**



తొండుపల్లిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి

**శంషాబాద్ ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** వాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తుచ,తప్పకుండా పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.శనివారం తొండుపల్లి వార్డు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని సూచించారు.నిబంధనలు పాటించకపోవడం వల్లనే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోవడంతో పాటు అంగ వికలాంగులుగా మారుతున్నారని ఆయన హెచ్చరించారు.ఎట్టి పరిస్థితులలోను మద్యం తాగిన తర్వాత వాహన నడపరాదని మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని ,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని తెలిపారు.తప్పకుండా హెల్మెంట్ ధరించాలని రాగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేయరాదని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,స్థానిక మాజీ ఉప సర్పంచ్ పేదిరపాటి ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పులిమామిడి రాజుకు ఆహ్వాన పత్రిక

**సదాశివపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తారీఖున పట్టణంలోని శ్రీ చెన్న బసవేశ్వరస్వామి వెండి ఆభరణాల అలం కరణ మహోత్సవాన్ని పురష్కరించుకుని నిర్వహించే మహోత్స వాలకు హాజరు కావాలని, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమా మిడి రాజును ఆలయ కమిటి బాధ్యులు ఆహ్వానిం చారు. శని వారం పులిమామిడిరాజును రాజు స్వగృహంలో ఆలయ కమిటి అధ్యక్షులు జీర్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి నాగన్న, పులి మామిడి వీరేశం, పాండురంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజన్న స్వామి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెలే పరామర్శ

**కొల్చారం, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మహమ్మద్, హరీష్‌లు ఇద్దరు ఒకే బైక్‌పై వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్ప డంతో జరిగిన ప్రమాదంలో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి శనివారం కొల్చారంలోని ఇరువురు మృతుల స్వగృహాలకు వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని భరోసా కల్పించారు. బాధిత కుటుం బాలకు ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్, ఆరిఫ్‌లకు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కులు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, బీఆర్‌ఎస్ నాయకులు నింగోళ్ల చెన్నయ్య, ముత్యం ప్రవీణ్ కుమార్, సూరెగారి నరేందర్‌రెడ్డి, వడ్ల ప్రభాకర్, నాగురి మనోహర్, యోయినోద్దీన్, మత్యంగారి సంతోష్ కుమార్, బాగారెడ్డి, కరెంటు రాజాగౌడ్, సోమ నర్సింలు, పాంఢ్ర వెంకటేశం, దుర్గాప్రసాద్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.